**భారతదేశం-చైనా సరిహద్దు వ్యవహారాల పై సంప్రదింపు మరియు సమన్వయం కోసం కార్య నిర్వాహక యంత్రాంగం యొక్క 33వ సమావేశం (మార్చి 25, 2025)**

మార్చి 25, 2025

భారత-చైనా సరిహద్దు వ్యవహారాల (WMCC)పై సంప్రదింపులు, సమన్వయం కోసం 33వ కార్య నిర్వాహక యంత్రాంగం సమావేశం 2025 మార్చి 25న బీజింగ్‌లో నిర్వహించబడింది. భారతదేశం ప్రతినిధి బృందానికి సంయుక్త కార్యదర్శి (తూర్పు ఆసియా) శ్రీ గౌరంగలాల్ దాస్ నాయకత్వం వహించగా, చైనా ప్రతినిధి బృందానికి చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ సరిహద్దు మరియు సముద్ర వ్యవహారాల విభాగం డైరెక్టర్ జనరల్ శ్రీ హాంగ్ లియాంగ్ నాయకత్వం వహించారు.

2. సానుకూల మరియు నిర్మాణాత్మక వాతావరణంలో నిర్వహించబడిన, ఈ సమావేశం భారతదేశం-చైనా సరిహద్దు ప్రాంతాలలో వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి ఉన్న పరిస్థితులను సమగ్రంగా సమీక్షించింది. ద్వైపాక్షిక సంబంధాలు పెంపొందించుకోవడం కోసం సరిహద్దులో శాంతి, ప్రశాంతత కీలకం. 2024 డిసెంబరులో బీజింగ్‌లో భారత-చైనా సరిహద్దు సమస్య పై 23వ ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి మరియు సమర్థవంతమైన సరిహద్దు నిర్వహణను ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన వివిధ చర్యలు మరియు ప్రతిపాదనలను ఇరు పక్షాలు పరిశీలించాయి. ఈ విషయంలో సంబంధిత దౌత్య, సైనిక వ్యవస్థలను నిర్వహించడానికి, బలోపేతం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. సరిహద్దు నదులు, కైలాష్-మానస సరోవర్ యాత్రతో సహా సరిహద్దు-సహకారం మరియు మార్పిడిలను త్వరగా తిరిగి ప్రారంభించడం పై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు.

3. ఈ సంవత్సరం చివరిలో భారతదేశంలో నిర్వహించనున్న ప్రత్యేక ప్రతినిధుల (SR) తదుపరి సమావేశానికి గణనీయమైన ఏర్పాట్లు చేయడంలో ఇరుపక్షాలు సమన్వయంతో పనిచేయడానికి అంగీకరించాయి.

4. భారతీయ ప్రతినిధి బృందం నాయకుడు సహాయ విదేశాంగ మంత్రి గౌరవనీయులైన శ్రీ హాంగ్ లీ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

న్యూఢిల్లీ

మార్చి 25, 2025